
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల జిల్లా వార్తలు
5★★
బుధవారం 6 మార్చి 2024

బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి 7లో..

సాగు, సాగునీటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి 8లో..

కొత్త యంత్రాంగం



- ఈసీ ఆదేశాలతో బదిలీలు కొలిక్కి
- జిల్లా అధికారుల్లో కొత్త ముఖాలు
- రెవెన్యూ, ఎక్సయిజ్, పోలీసు తదితర శాఖల్లో ప్రక్షాళన

జగిత్యాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా యంత్రాంగంలో దాదాపుగా అన్నీ కొత్త ముఖాలే ఉంటున్నాయి. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో పలు ప్రభుత్వ విభాగాల్లోని అధికారులల్లో బదిలీలు చోటుచేసుకున్నాయి. ప్రధానంగా రెవెన్యూ, పోలీసు, ఎక్సయిజ్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ తదితర శాఖల్లో బదిలీలు జరిగాయి. ఎన్నికల బదిలీలు దాదాపుగా పూర్తయినట్లుగా అధికార వర్గాలు అంటున్నాయి. రెవెన్యూ శాఖలో అదనపు క లెక్టర్ స్థాయి అధికారి నుంచి ఆర్‌డీవోలు, తహసీల్దార్ల వరకు పూర్తి స్థాయిలో దాదాపుగా బదిలీ చేశారు.

పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఎన్నికల కమిషనర్ ఆదేశాలతో పలు శాఖల్లో బదిలీలు జరగగా, మరికొన్ని శాఖల్లో దీర్ఘకాలికంగా బదిలీలు లేకపోవడంతో ఇవి చోటు చేసుకున్నాయి. ప్రధానంగా జిల్లాలో మూడేళ్లుగా పోస్టుల్లో ఉన్నవారితో పాటు సొంత జిల్లాలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు, అధికారులను బదిలీ చేశారు. దీంతో జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల్లో కీలకమైన పోస్టు ల్లో పలువురు కొత్త అధికారులు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

రెవెన్యూ శాఖలో ప్రక్షాళన...

జిల్లాలో ప్రధానంగా రెవెన్యూ శాఖలో భారీ ప్రక్షాళన జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లతను ఇటీవల సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ గా బదిలీ చేశారు. ఆమె స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా వ్యవహరిస్తున్న పర్మరాంబాబును నియామకం చేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా శ్రీనివాస్‌ను జగిత్యాలలో నియామకం చేశారు. అదేవిధంగా కోరుట్ల ఆర్‌డీవో రాజేశ్వర్‌ను వేములవాడ ఆర్‌డీవోగా బదిలీ చేయగా, ఆయన స్థానంలో సిరిసిల్ల డిప్యూటీ కలెక్టర్ ఆనంద్ కుమార్‌ను కోరుట్లకు బదిలీ చేశారు.

జగిత్యాల ఆర్‌డీవో నర్సింహమూర్తిని హైద్రాబాద్‌లోని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి అడ్మి నిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బదిలీ చేయగా, ఆయన స్థానంలో వేములవాడ ఆర్‌డీవో మధుసుదన్ రెడ్డిని నియమించారు. వీరందరూ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. కాగా జిల్లాలోని పలు మండలాల్లో తహసీల్దార్లుగా విధులు నిర్వహిస్తున్న పలువురిని నిజామాబాద్, నిర్మల్, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలకు కేటాయించగా ఆయా జిల్లాల నుంచి జగిత్యాల జిల్లాకు సుమారు పదిహేను మంది వరకు తహసీల్దార్లను కేటాయించారు. వీరందరికి ఉన్నతాధికారులు ఆయా మండలాల్లో పోస్టింగ్‌లు ఇవ్వడంతో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల విధుల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించే రెవెన్యూ అధికారుల బదిలీలలను పకడ్బందీగా దాదాపుగా పూర్తి చేశారు.

పోలీసు, ఎక్సయిజ్ శాఖల్లో సైతం..

జిల్లాలోని పోలీసు, ఎక్సయిజ్ శాఖల్లో సైతం ఉన్నతాధికారులు బదిలీలు జరిగాయి. బదిలీ అయినా వారి స్థానంలో కొత్త అధికారులు బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో ఎక్సయిజ్ సూపరెండెంట్‌గా వ్యవహరిస్తున్న శ్రీధర్‌ను ఇతర జిల్లాకు బదిలీ చేయగా ఆయన స్థానంలో హైద్రాబాద్‌లో పని చేస్తున్న సత్యనారాయణ నియామకం చేశారు. అదేవిధంగా జగిత్యాల ఎక్సయిజ్ సీఐ ప్రభాకర్ రెడ్డి స్థానంలో సర్వేశ్వర్, మెట్‌పల్లి ఎక్సయిజ్ సీఐ రాధ స్థానంలో వినోద్ రాథోడ్, కాగా ధర్మపురి ఎక్సయిజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను సైతం బదిలీ చేసి కొత్తవారిని నియమించారు. పోలీసు శాఖల్లో సైతం ప్రక్షాళన జరిగింది.

జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల డీఎస్‌పీలను బదిలీ చేశారు. జగిత్యాలలో పనిచేస్తున్న డీఎస్పీ వెంకటస్వామిని హైద్రాబాద్ సిటీ హెడ్ క్వార్టర్స్ సీపీటీసీ ఏసీపీగా బదిలీ చేయగా, ఈయన స్థానంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఏసీపీగా పనిచేస్తున్న డి. రఘు చందర్‌ను జగిత్యాల డీఎస్పీగా నియమించారు. మెట్‌పల్లిలో పని చేస్తున్న డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డిని బదిలీ చేస్తూ డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. ఈయన స్థానంలో టీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్‌పీగా పని చేస్తున్న కె ఉమా మహేశ్వర్‌రావును మెట్‌పల్లి డీఎస్పీగా నియమించారు. ఈ మేరకు పోలీసు అధికారులు జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్నారు. జిల్లాలో పలు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను, ఎస్‌ఐలను సైతం స్థానచలనం చేశారు. ఆయా పోలీసు సర్కిళ్లు, పోలీసు స్టేషన్లలో కొత్త అధికారులు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

ఇతర శాఖల్లోనూ అదే మాదిరిగా..

జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల్లోనూ ఇటీవల భారీగా బదిలీలు జరిగాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న నరేశ్‌ను ఇటీవల బదిలీ చేయగా, ఆయన స్థానంలో వరంగల్‌కు చెందిన సంపత్ రావును నియమించారు. జడ్పీ సీఈవోగా గౌతం రెడ్డిని నియమించారు. జిల్లా వ్యవసాయ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సురేశ్ కుమార్‌ను హైద్రాబాద్‌కు బదిలీ చేసి ఆయన స్థానంలో వాణిని జిల్లా వ్యవసాయ అధికారిణిగా నియమించారు. అడిషనల్ డీఆర్‌డీవో, మెట్‌పల్లి, కోరుట్ల, రాయికల్ మున్సిపల్ కమిషనర్లు, పలువురు ఎంపీడీవోలు బదిలీ అయ్యా రు. వీరితో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన పలువురు మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు బదిలీ కాగా, వారి వారి స్థానంలో కొత్త అధికారులు నియామకమై విధులు నిర్వహిస్తున్నారు. నూతన అధికారుల తో క్షేత్ర స్థాయిలో కొత్త ధనం కనిపిస్తోంది. పాలన తీరులో కొత్త కొత్త మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పలు ప్రభుత్వ శాఖలకు జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు బదిలీ కావ డం, కొత్త అధికారులు వచ్చి విధులు నిర్వర్తిస్తున్న తీరు అటు ఉద్యోగ వర్గాల్లో ఇటు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



ఫిల్టర్ బెడ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ

జగిత్యాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణ ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న ఫిల్టర్ బెడ్ ప్రాంతాన్ని మంగళవారం బల్దియా చైర్ పర్సన్ అడువాల జ్యోతితో కలిసి ఎమ్మెల్సీ పరిశీలించారు. అనంతరం ధర్మసముద్రంలో ఉన్న నీటి నిలువలను పరిశీలించి తాగు నీరు సరఫరాపై అధికారులతో సమీక్షించారు. మిషన్ భగీరథ నీరు జగిత్యాల పట్టణ ప్రజలకు 50 శాతం మేరకు అందుతున్నాయని, మిగతా 50 శాతం ధర్మసముద్రం నుంచి ప్రత్యేక క్లోరినేషన్ ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లెపెల్లి దుర్గయ్య, అల్లాల రమేష్ రావు, నక్క జీవన్, ఏతు చరణ్ తేజ ఉన్నారు. అలాగే సారంగాపూర్ మండలం లచ్చక్కపేట, జగి త్యాల అర్బన్ మండలం గోపాల్‌రావు పేట గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు.

కోటిలింగాలలో శివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

వెల్గటూర్ మార్చి 5: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల ఆలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి తహసీల్దార్ అధ్యక్షతన మంగళవారం అన్ని శాఖల అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఉమ్మడి జిల్లా నలుములల నుంచి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, సీఐ నర్సింహారెడ్డి, ఎస్సై ఉమ సాగర్, పీసీసీ మెంబర్ శైలెందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఎంపీటీసీ అనుమాల మంజుల, మాజీ ఆలయ చైర్మన్ పదిరా నారయణ రావు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే

ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

జగిత్యాల టౌన్, మార్చి 5 : మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. గడిచిన మూడు నెలల డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు, వాహనాల తనిఖీ తదితర అంశాలపై పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించి మాట్లాడారు. గడిచిన నెలరోజుల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన 956 మంది పై కేసులు నమోదు చేశామన్నారు. ఇందులో 223 మంది వ్యక్తులకు కోర్టు ద్వారా రూ. 1,98,400 జరిమానా విధంచామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. వాహనదారులు రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఉన్నారు.

సేవలను మరింత విస్తృతపరచాలి

లయన్స్ క్లబ్ గవర్నర్ రాజారెడ్డి



వైద్య శిబిరం కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న లయన్స్ క్లబ్ గవర్నర్

రాయికల్, ఫిబ్రవరి 5: నిరుపేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిన అని లయన్స్ క్లబ్ గవర్నర్ హన్మాండ్ల రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. పలువురు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను కొనసాగించడంలో ముందు వరుసలో ఉన్న రాయికల్ లయన్స్ క్లబ్ స్థానాన్ని సుస్థిరపరుచుకోవాలని సూచించారు. అనంతరం 2023-24 సంవత్సరంలో నిరుపేదల కోసం చేపట్టిన 78 సేవా కార్యక్రమాల వివరాలను తెలుసుకుని అభినందించారు. పద్మశాలి సేవా సంఘంలో ఏర్పాటు చేసే అక్యుప్రెషర్ ఉచిత వైద్య శిబిరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ కాటిపెల్లి రాంరెడ్డి, డీసీలు మ్యాకల రమేష్, చౌడారపు లక్ష్మీనారాణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొమ్ముల ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోసారపు శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులు బొడుగం అంజిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

జగిత్యాలలో బీఆర్ఎస్‌కు మరో షాక్

- 50 మంది సీనియర్ల రాజీనామా
- కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం.?

జగిత్యాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలలో ఇటీవల జరిగిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో కౌన్సిలర్లు బీఆర్ఎస్‌కు ఇచ్చి న షాక్ నుంచి తేరుకోకముందే తాజాగా మరో 50 మంది సీనియర్ నా యకులు రాజీనామా చేసి మరో షాక్ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని దేవి శ్రీ గార్డెన్‌లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్, సతీష్ రాజ్, హరి అశోక్ కుమార్, పుల్లూరి సత్యనారాయణ, నాగుల కిషన్‌గౌడ్, ఎలుగందుల రవి, వాసాల వెంకటే శ్వర్లుతో పాటు 50 మంది సీనియర్ నాయకులు, ఉద్యమ కారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. 10 ఏళ్ల పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ తమలో ఏ ఒక్కరికీ న్యాయం జరగలేదన్నారు. పార్టీ కోసం ఎలాంటి పనిచేయని వారికి, ఏనాడు జై తెలంగాణ అనని వారికి పద వులు కట్టబెట్టి అవమానించారన్నారు. నియంతృత్వ ధోరణి, అహంకార పూరిత ప్రవర్తన ఉన్న నాయకత్వంలో పనిచేయడం ఇష్టంలేకనే మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నామన్నారు. అనంతరం రాజీనామా పత్రాల ను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌లకు ప్రతులను పంపారు.



బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన నాయకులు వీరే

ఇదిలా ఉండగా రాజీనామా చేసిన 50 మంది రెండు, మూడు రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. దీనికోసం రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో సింగం భాస్కర్, సింగం గంగాధర్, వేణుగోపాల్, సత్యం, రామానందం, శ్రీనివాస్, సత్యం ఉన్నారు.

విద్యార్థులు తరగతి గదిలో ఏకాగ్రతతో ఉండాలి

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి

జగిత్యాల అర్బన్, మార్చి 5: ప్రతి విద్యార్థి తరగతి గదిలో ఏకాగ్రతతో అధ్యాపకులు భోధించే విషయాలను విశ్లేషించుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి అన్నారు. ఆకాశమే హద్దుగా అల్ఫోర్స్ ఎలిగేన్స్ కార్య క్రమం సాగడం సంతోషకరంగా ఉందన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఫేర్‌వెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరేందర్‌రెడ్డి హాజరై సరస్వతీ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది యువకులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, దీని కారణంగా అనుకున్న లక్ష్యాలను చేరుకోలేక అసాంఘిక కార్యకలాపాలకు బానిసవడం దురదృష్టకరమన్నారు. పోషకులు సైతం విద్యార్థుల పట్ల నిరంతర పర్యవేక్షణతో పిల్లలకు కావాల్సిన వనరులను సమ కూర్చాలన్నారు. 34 ఏళ్లుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యాభివృద్ధికి పాటు పడుతూ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు.



బహుమతులు అందుకున్న విద్యార్థులతో నరేందర్‌రెడ్డి

అనంతరం వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పలు పరీక్షల్లో, క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన పలు సాంస్కృతిక, కళాప్రదర్శనలు అబ్బుర పరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోష కులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

వెల్గటూర్ మార్చి 5: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయించడం పట్ల మండల బీఆర్ఎస్ నాయకులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు రామ్‌చంద్ర గౌడ్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్‌కు పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్, నాయకులు రంగు తిరుపతి, కొప్పుల సురేష్, తిరుపతి, లింగయ్య పాల్గొన్నారు.

బుగ్గారం : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయించడం పట్ల మండల బీఆర్ఎస్ నాయకులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు గాలిపల్లి మహేష్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్బాడుతూ కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్, మాజీ మండల అధ్యక్షుడు సీర్నేనేని మల్లేషం, మండల కో అప్సన్ సభ్యులు అబ్దుల్ రహమా న్, మాజీ మండల యూత్ అధ్యక్షులు బల్లురి వంశీధర్ రావు, నాయకులు పొన్నం సత్తయ్య, దసర్తి పూర్ణ చందర్, బీసగోని తిరుపతి, ఎండీ అజీజ్ పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాలిస్తే నష్టాలు

కొడిమ్యాల, మార్చి 5 : వరి కోతల తర్వాత వరి కొయ్యలను కాల్చినట్లయితె రైతులకు నష్టాలు జరుగుతాయని ఏడీఏ ప్రియదర్శిని అన్నారు. మంగళవారం మండలంలోని తిర్మాలాపూర్ రైతు వేదిక భవనంలో కరీంనగర్ వ్యవసాయ రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ రైతులు వరిలో పాటించాలిసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ వరి కోతల తర్వాత కొయ్యలను కాల్చకుండా భూమిని కలియ దున్నించాలన్నారు. వరిలో సమగ్ర సస్య రక్షణ చర్యలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఆశిస్తున్న తెగుళ్ల, పురుగులను గురించి అవగాహన కలిపించారు.

యూరియా అధికంగా వాడటం వలన కలుగే దుష్ప్రయోజనాలపై అవగాహన కలిపించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏవో పి. జ్యోతి, తిర్మాలాపూర్ సింగిల్ విండో చైర్మన్ రాజేందర్, ఎంపీటీసీ మహేష్, ఉపాధ్యక్షుడు సురేశ్‌రావు, డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, ఏఈవోలు శ్రీనివాస్, గ్రీష్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు

పెగడపల్లి, మార్చి 5 : అహర్నిషలు ప్రజాసేవే లక్ష్యంగా పని చేసిన నాయకుడు కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ గోళి శోభాసురేందర్‌రెడ్డి, మండల నాయకులతో కలిసి రమణారావు మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ పార్లమెంట్ పెద్దపల్లి అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేరును పార్టీ అధినేత ప్రకటించినందున పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో పని చేసి ప్రజల మనిషిని గెలిపించుకోవాలని కోరారు. సమావేశంలో నాయకులు కరుణాకర్ రావు, మోహన్ రెడ్డి, రాజేశ్వర్ రావు, వేణుగోపాల్, వెంకన్న, నరేందర్ రెడ్డి, బొమ్మెన స్వామి, రవి, పద్మ, సాగర్ రావు, రాజేశం, సత్తయ్య, రాజశేఖర్, బోగలక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పెగడపల్లిలో విలేఖరులతో మాట్లాడుతున్న రమణారావు

PUBLIC NOTICE

This is to inform to the public at large that our Corporation has proposed to sanction a **Term Loan of Rs.50.00 Lakhs to Dr. Addagatla Harshitha,** W/o. **Dr. Adepu Anurag,** C/o. **M/s. Vinayaka Little Star Childrens Hospital**, Opposite Bus Stand ingate lane, Rathala Pump, Korutla Town & Mandal, Jagtial District for acquiring electro medical equipments under Practicing Doctor's Scheme. With regard to collateral security for the above loan, the following property is proposed to be offered:

COLLATERAL SECURITY:

Sri Adepu Anand is offering Freehold interest in Residential Building bearing H.No. 1-1-476 & 1-1-477 along with land admeasuring 713.55 Sq.yds covered by Sy. No.154 situated at Bheemunidubba, Street No.5, Korutla Town & Mandal, Jagitial District as Collateral Security. The above surety is claiming title to the said property by virtue of Regd. Partition Deed Doc. Nos. 2777/2011, dt: 01.12.2011 (SRO- Korutla). The property is presently bounded by **North:** H.No: 1-1-474 belongs to Sri. Dasari Ganga Ashalu, **South: 22 feet wide road (proposed to 30 feet wide road), East:** H.No: 1-1-475 belongs to Sri. Adepu Vinod and **West:** H. No: 1-1-576 belongs to Sri. Udutha Shankar

Hence, any person/institution, banks, having any claim/right/interest or any objections for mortgage of the above property in favour of our corporation shall inform to the undersigned in writing with the documentary proof/evidence with in **7 days** of this notice, otherwise it shall be deemed that the above properties are free from encumbrance, charges, adverse claims and the Corporation will proceed further with the equitable mortgage transaction. Please note that objections received after the said notice period are not at all binding on the Corporation.

Date: 05.03.2024
Place: Karimnagar.

Sd/- ASSISTANT GENERAL MANAGER
A.P. STATE FINANCIAL CORPORATION
Opp: Dist. Collectorate Complex KARIMNAGAR,
(0878) 2243662.Mobile: 8897255433

రైలు ఢీకొని వృద్ధుడి మృతి


వృద్ధుడి మృతదేహం

జమ్మికుంట, మార్చి 5: జమ్మికుంట రైల్వే స్టేషన్లో ఓ వృద్ధుడు (65) పట్టాలు దాటుతుండగా అయోధ్య స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తిం పు కార్డులు లభించలేదు. మృతుడు తెలుపు రంగు ఫుల్‌షర్ట్, దానిపై నలుపు లైట్‌బ్రౌన్ రంగు నిలువు గీతల డిజైన్, నీలి రంగు గీతల లుంగీ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చు రీలో భద్రపరిచారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి తెలిపారు.

రూ.7,400 పలికిన పత్తి ధర

జమ్మికుంట, మార్చి 15: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.7,400 పలికింది. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కె ట్‌కు 71మంది రైతులు 687క్వింటాళ్ల విడిపత్తి, ఐదుగురు రైతులు క్వింటా ళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహి రంగ వేలం ద్వారా గరిష్ఠ ధర రూ.7,400, కనిష్ఠ ధర రూ.5వేలు చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

దొంగతనం కేసులో నిందితుడికి ఏడాది జైలు

సిరిసిల్ల క్రైం, మార్చి 5: దొంగతనం చేసిన వ్యక్తికి ఏడాది జైలు శిక్షతో పాటు 200 రూపాయల జరిమానా విధిస్తూ ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ సృజన మంగళవారం తీర్పు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిపేట్ మండలం సింగారం గ్రామానికి చెందిన ఘనగోని బంటి షాప్‌లో సెప్టెంబర్ 2, 2023న రాత్రి 10 గంటల సమయంలో దొంగతనం జరిగింది. షాప్‌లో క్యాష్ కౌంటర్‌ను ఓపెన్ చేసి అందులో ఉన్న రూ. 3,500 దొంగతనం చేసారని బాధితులు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నేరస్తుడిని పట్టుకొని కోర్టుకి తరలించారు. కోర్టులో నేరస్థుడు అయిన రామేండ్ల సుధీర్ దొంగతనం చేసానని ఒప్పుకున్నందున న్యాయమూర్తి ఒక ఏడాది సంవత్సరం జైలు శిక్ష , రూ.3,500 జరిమానా విధించినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య


విద్యశ్రీ (ఫైల్)

చందుర్తి, మార్చి 5: రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మూడపల్లి అనుబంధ గ్రామమైన గొస్కులపల్లికి చెందిన ముదాం విద్యశ్రీ హైదరాబాద్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. గొస్కులపల్లి గ్రామానికి చెందిన విద్యశ్రీ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిగా పని చేస్తోంది. ఆరు నెలల క్రితం వరకు వర్క్ ఫ్రం హోం విధులు నిర్వహించింది. అనంతరం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్టల్‌లో ఉంటూ విధులకు హాజరవుతోంది. వేములవాడ చెందిన ఓ యువకుడితో ఈ నెల 17న వివాహం జరగాల్సి ఉంది. సోమవారం మధ్యాహ్నం హాస్టల్‌లోని బాత్‌రూంలో ఉరేసుకుంది. గమనించిన హాస్టల్ యాజమాన్యం చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

వీణవంక, మార్చి5: వేతనాలు చెల్లించాలని మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి మంగళవారం వినతిపత్రం అందించారు. వేతనాలు సరైన సమయానికి రాకపోవడంతో కుటుంబ పోషణ భారమవుతోందన్నారు. వేసవి దృష్ట్యా సమయాన్ని కుదించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు కండే సదయ్య, కిషన్‌రావు, దాసారపు వెంకటేశ్, మహంకాళి కొంరయ్య, శంకర్, మల్లయ్య, లక్ష్మీ, నిజాముద్దీన్, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో మహాశివరాత్రికి ఏర్పాట్లు


వేములవాడలో ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలు


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

వేములవాడ టౌన్, మార్చి 5: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి జాతరకు రాజన్న క్షేత్రం ముస్తాబైంది. రాజన్న ఆలయంలో మూడు రోజులపాటు మహాశివరాత్రి జాతరను అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు అధికార యంత్రంగా ఏర్పట్లు సిద్ధం చేస్తుంది. మహాశివరాత్రి జాతరకు సుమారుగా నాలుగు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం వున్నట్లు అధికారులు అంచానా వేస్తున్నారు. వేములవాడ ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పట్టణాన్ని సర్వంగ సుందరంగా సిద్ధం చేశారు. వేములవాడలోకి ప్రవేశించే మార్గాలను కమాన్‌ల వద్ద స్వాగత తోరణాలను భక్తులకు స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేశారు. నందికమాన్ చౌరస్తాతో పాటు మూలవాగు బ్రిడ్జిపై రంగురంగుల విద్యుత్ దీపాలతో భక్తులను మంత్ర ముగ్దులు చేసేలా ఏర్పాట్లను చేశారు. రాజన్న ఆలయం విద్యుత్‌దీపాలతో వెలుగులు జిమ్ముతుంది. ఆలయ గర్భగుడి, మహామండపంతో పాటు ఆలయంలోకి ప్రవేశించి మార్గాల్లో రంగు రంగు పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

ఇతర రాష్ట్రాల నుంచి రానున్న భక్తులు

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయానికి తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గడ్, మహారాష్ట్ర ప్రాంతాల వారు ఎక్కువ సంఖ్యలో రానున్నట్లు తెలుస్తుంది. దేవాలయానికి వచ్చే భక్తులు జాగం ముట్టించి మొక్కులు అప్పగించేందుకు వీలుగా భక్తులకు ఇబ్బందులు తలేత్తకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఈవో కృష్ణప్రసాద్‌లు ఎప్పటికప్పుడు ఆలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. దేవాలయ పరిసరాల్లో 850 సీసీ కెమెరాలను, కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సెంటర్‌కు అనుసందానం చేసి 24 గంటలు పోలీసుల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు చేపట్టారు. మహాశివరాత్రి జాతర ఏర్పాట్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసర సేవలు అందిచేందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతర జరిగే ప్రాంతాల్లో, బస్టాండు సమీపంలో వైద్యకేంద్రాలను ఏర్పాటు చేసి 104, 108 వాహనాలను ఆలయ పరిసరాల్లో అందుబాటులో చర్యలు చేపట్టారు.

రాజన్న హుండీ ఆదాయం ఒక కోటి 14 లక్షలు

వేములవాడ టౌన్: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించినట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ తెలిపారు. రాజన్న ఆలయ ఓపెన్‌స్లాబ్‌లో ఆలయ అధికారులు, సిబ్బంది కలిసి హుండీ ఆదాయాన్ని లెక్కించగా రూ. ఒక కోటి 14 లక్షల 2 వేయిల 466 నగదు సమకూరగా 124 గ్రాముల 500 మిల్లి గ్రాముల బంగారం, 7 కిలోల 500 గ్రాముల వెండి సమకూరినట్లు ఆలయాధికారులు వెల్లడించారు. హుండీ లెక్కింపును ఈవో కృష్ణప్రసాద్, కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ ఏసి చంద్రశేఖర్, పర్యవేక్షకులు ఏఈవో హరి కిషన్, జయకుమారి, ప్రతాప నవీన్ తదితరులు పర్యవేక్షించారు.

విద్యానిధి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, మార్చి5 : విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహిస్తున్న అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నాతనియల్ తెలిపారు. విద్యార్థులకు 20 లక్షల రూపాయల స్కాలర్‌షిప్ అందించుటకు నిర్ణయించారన్నారు. యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్‌కొరియా, న్యూజిలాండ్ విశ్వ విద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సుల్లో చదివేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు కరీంనగర్ జిల్లాకు చెందిన ఎస్సీ కులమునకు చెందినవారై ఉండాలన్నారు. సంవత్సర ఆదాయం 5 లక్షలకు మించకుండా ఉండాలన్నారు. గ్రాడ్యుయేషన్‌లో 60శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలన్నారు. వీసా అర్హత కలిగి, విదేశీ విశ్వ విద్యాలయము నందు అడ్మిషన్ పొంది ఉండాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి తెలిపారు.

గ్రూప్స్ ఉచిత శిక్షణ దరఖాస్తులకు తుది గడువు నేడు

గణేశ్‌నగర్, మార్చి 3: కరీంనగర్‌లోని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్‌లో (అంబేడ్కర్ స్టడీ సర్కిల్) గ్రూప్ 1,2,3,4, బ్యాంకింగ్, రైల్వే, స్టాఫ్ సెలక్షన్, ఇతర పోటీ పరీక్షలకు 5 నెలల ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుకు బుధవారం తుది గడువని ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా డైరెక్టర్ బండ శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష మార్చి 10న కరీంనగర్‌లో నిర్వహిస్తారని తెలిపారు. ఎన్నికైన 100 మందికి ఉచిత భోజన, వసతులతో పాటు శిక్షణ తరగతులను నిర్వహిస్తారు.

8న ఎమ్మార్పీఎస్ సదస్సు

సుభాష్‌నగర్, మార్చి 5: ఎమ్మార్పీఎస్ కరీంనగర్ నియోజకవర్గ సదస్సును ఈ నెల 8న నిర్వహిస్తున్నామని, ఈ సదస్సును విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనీల్ పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్‌లోని కార్ఖానగడ్డలో ఎమ్మార్పీఎస్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా కొమ్ముల రమేశ్, ప్రధాన కార్యదర్శి దండు రమేశ్, ఉపాధ్యక్షుడిగా గాలి అరుణ్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి దండు అంజయ్య, కనకం అంజిబాబు, నీర్ల కుమారస్వామి, మా రంపెల్లి మల్లేశం, గనికంటి వెంకన్న, చిలుక శ్రీనివాస్, విజయకుమార్, కొమ్ముల సాయికృష్ణ, కొమ్ముల రాజమల్లు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుడి రిమాండ్

రుద్రంగి మార్చి 5: రుద్రంగి మండల కేంద్రంలో గంజాయి విక్రయిస్తున్న యువకుడిని రిమాండ్‌కు తరలించినట్లు చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం కార్యాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన జమీర్ అనే యువకుడు ఎల్లమ్మ ఆలయ సమీపంలో గంజాయి విక్రయిస్తున్నాడన్న సమాచారంతో పట్టుకున్నట్లు పేర్కొన్నారు. అతడి వద్ద400గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు.

విద్యుత్ చౌర్యం కేసులో ఇద్దరికి శిక్ష

కరీంనగర్ క్రైం, మార్చి 5: విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ ట్రాన్స్‌కో విజిలెన్స్ పోలీసులకు పట్టుబడిన కేసులో ఇద్దరు నిందితులకు జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీవాణి జైలు శిక్ష లేదా జరిమానా చెల్లించాలని తీర్పు వెలువరించిందని ట్రాన్స్‌కో విజిలెన్స్ సీఐ శ్రీలక్ష్మి తెలిపారు. జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన కవ్వంపల్లి రవి, వావిలాల గ్రామానికి చెందిన ఉర సంపత్‌లకు 9,597 రూపాయలు, 5,914 రూపాయల వంతున జరిమానా లేదా 3 నెలల సాధారణ జైలు శిక్ష విధించినట్లు సీఐ తెలిపారు.

విశ్వకర్మ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సుభాష్‌నగర్, మార్చి 5: విశ్వకర్మ ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శివపురి రాజేశం కోరారు. మంగళవారం కరీంనగర్‌లోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విశ్వకర్మల పాత్ర కీలకమన్నారు. గత ప్రభుత్వ హయాంలో విశ్వకర్మల బతుకులు బాగుపడతాయని ఆశించి భంగపడ్డామన్నారు. తమ సమస్యలు తెలుపుదామంటే వినే నాయకుడే కరువయ్యాడని వాపోయారు. తమ వృత్తులకు ఆటంకం కలిగించే విధంగా అటవీశాఖ తీసుకువచ్చిన జీవోతో తమను కేసీఆర్ రోడ్డుపాలు చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి బీసీ కులగణన చేస్తామని తీర్మానం ఆమోదించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విశ్వకర్మల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 7న నగరంలోని ఇందిరా గార్డెన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని విశ్వకర్మలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడే తమకు అనేక సంక్షేమ అందాయన్నారు. 2008లో వైఎస్ఆర్ ఉన్నపుడు జీవో 85 ద్వారా ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఫెడరేషన్ ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల వేణుగోపాలచారి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గర్రెపల్లి నారాయణ స్వామి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చింతల రాజేశ్వర్, పూసాల నారాయణస్వామి, ఊకంటి ఓంకార్, చెల్పూరి జయ, జిల్లా మహిళ అధ్యక్షురాలు పోలోజు అంజలిదేవి, సావనపల్లి లక్ష్మి, పోలోజు లక్ష్మి, పోలోజు అంజమ్మ, పోలోజు విక్రమ్, గర్రపల్లి రాజేశం పాల్గొన్నారు.

ధర్మపురిలో బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

● కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

ధర్మపురి, మార్చి 5: ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో మార్చి 20 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. స్థానిక టీటీడీ ధర్మశాల ఆవరణలో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన బ్రహ్మోత్సవాల సమన్వయ సమావేశానికి డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జగిత్యాల డీఎస్పీ రఘునందన్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు చేపట్టాల్సిన వసతుల ఏర్పాట్ల గురించి చర్చించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వేలాది మంది భక్తులు హాజరు కానున్న దృష్ట్యా ఎలాంటి ఆటంకాలు లేకుండా సేవాభావంతో పనిచేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం అదనంగా కార్మికులను నియమించి ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఆలయాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ చేసి క్షేత్రంలో ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలన్నారు. ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాల సందర్భంగా అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రయాణికుల సంఖ్యను బట్టి అదనంగా ఆర్టీసీ బస్సులు నడిపించాలన్నారు. గోదావరి నది, దేవాలయం, బస్‌స్టేషన్, మున్సిపల్ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాన్స్‌కో డీఈఈ రాజరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ మురళి, మిషన్ భగీరథ డిఈఈ రాహుల్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఇన్‌చార్జ్ ఈఈ నరసింహమూర్తిని వారి వారి విధులు సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ డీఎం సుమతి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఇందారపు రామయ్య, సీఐ రాంనర్సింహరెడ్డి, తహసీల్దార్ కృష్ణచైతన్య, ఆర్యవైశ్య సంఘం నేత జక్కు రవీందర్ అధికారులు పాల్గొన్నారు.

అనుమతి లేని ఇల్లు కూల్చేందుకు అధికారుల యత్నం

● అడ్డుకున్న కుటుంబ సభ్యులు


అయిలయ్య ఇంటి వద్ద అధికారులు, పోలీసులు

శంకరపట్నం, మార్చి 5: గ్రామపంచాయతీ అనుమతి లేదని ఇంటిని కూల్చేందుకు అధికారులు సిబ్బందితో కలిసి రాగా కుటుంబీకులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే.. కరీంపేట గ్రామానికి చెందిన అంకతి రాజయ్య కుటుంబ సభ్యులు రేకుల షెడ్డు నిర్మించుకున్నారు. ఆ ఇంటిలో రాజయ్య మేన అల్లుడు వనపర్తి అయిలయ్య కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. డీపీవో ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిటీ మంగళవారం ఇంటి నిర్మాణం తొలగించుటకు అక్కడికి వెళ్లారు. ఇంటిలో నివాసం ఉన్న అయిలయ్య కుటుంబ సభ్యులు, వారి బంధువులు ఆందోళనకు దిగారు. ఆత్మహత్య చేసుకుంటానని అయిలయ్య మందు డబ్బాతో బెదరించాడు. అధికారులు నాలుగు రోజుల గడువు ఇచ్చి వెనుదిరిగారు.

భార్యను హత్య చేసిన వ్యక్తి అరెస్టు


పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ క్రిష్ణ

పాలకుర్తి, మార్చి 5 : బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రంగాపూర్ గ్రామంలో సోమవారం భార్యను హత్య చేసిన కొమురయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పెద్దపల్లి ఏసీపీ గజ్జి క్రిష్ణ తెలిపారు. బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏసీపీ మాట్లాడారు. రంగాపూర్ గ్రామానికి చెందిన కలవేన కొమురయ్య అనే సింగరేణి ఉద్యోగి తన భార్య కౌసల్య(43)ను గొడ్డలితో నరికి హత్య చేశాడన్నారు. కొమురయ్యను అరెస్టు చేయటంతో పాటు హత్యకు ఉపయోగించి గొడ్డలిని, మోటర్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కొమురయ్య, కౌసల్య మధ్య కొంత కాలంగా మనస్పర్థలు వచ్చి గొడవలు జరుగుతున్నాయని, కొమురయ్యకు రంగాపూర్‌లో వివాహేతర సంబంధం ఉన్నదని మృతురాలికి అనుమానం ఉండేదని,ఆ విషయమై ఇద్దరి మధ్య గొడవలు జరుగుతుండేవన్నారు. గోదావరిఖనిలో ఉద్యోగం చేస్తున్న కొమురయ్య రంగాపూర్‌లో వ్యవసాయం చేస్తున్నాడని, కొమురయ్య రంగాపూర్‌లోనే ఉందామని అనగా మృతురాలు ఒప్పుకోలేదని, దీంతో భార్యను తప్పిస్తే తాను ప్రశాంతంగా ఉండొచ్చనే ఆలోచనతో గోదావరిఖని నుంచి ఇంటి సామానును తీసుకరావడానికి వెళ్లగా అక్కడ ఇద్దరి మధ్య గొడవ జరిగిందన్నారు. అప్పటినుంచి కక్ష పెంచుకున్న కొమురయ్య సోమవారం మధ్యాహ్నం నిద్రిస్తున్న కౌసల్యను గొడ్డలితో నరికి చంపాడన్నారు. గొడ్డలిని గ్రామ శివారులోని ఎస్ఆర్ఎస్‌పీ కెనాల్‌లో పడేసి తన ద్విచక్ర వాహనంపై వెళ్లి రాత్రి అక్కడే ఉండి మంగళవారం గోదావరిఖనికి వెళ్తుండగా అందుగులపల్లి గ్రామ శివారులో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని 24 గంటలలోపు అరెస్టు చేసినందుకు బసంత్‌నగర్ ఎస్ఐ ఆర్ స్వామిని, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

ఈ పాత్రికేయుల సమావేశంలో పెద్దపల్లి సీఐ ఆర్ క్రిష్ణ, ఎస్ఐలు ఆర్ స్వామి, శివాణిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ లోన్ పేరుతో మోసం

● మెట్‌పల్లిలో యువకుడికి ఇబ్బందులు

మెట్‌పల్లి, మార్చి 5: మెట్‌పల్లి పట్టణానికి చెందిన రాంపల్లి శ్యామ్‌కుమార్ అనే ఓ ప్రైవేటు ఉద్యోగి లోన్ యాప్‌తో మోసపోయాడు. విషయం తెలియడంతో మంగళవాం మెట్‌పల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. రాంపల్లి శ్యామ్‌కుమార్ ఫిబ్రవరి 15న హైదరాబాద్‌లోని కొత్తపేట పెట్రోల్ బంకు సమీపంలోని ఎస్‌బీఐ లోగోతో ఉన్న క్రెడిట్ కార్యాలయంలోకి వెళ్లాడు. క్రెడిట్ కార్డు కావాలని అక్కడ ఉన్న వారిని అడగా ఆయన సిబిల్ స్కోర్ పరిశీలించి నీకు రాదని తెలిపారు. నీకు కావాలంటే క్రెడిట్ బీ అనే లోన్ యాప్ ద్వారా తీసుకుంటే సిబిల్ స్కోర్ పెరుగుతుందని యాప్ డౌన్‌లోడ్ చేశారు. అన్‌లైన్ ద్వారా రూ. 3వేలు అకౌంట్‌కు జమ చేయించారు. అనంతరం దానిని తిరిగి చెల్లించాడు. మళ్లీ ఈ నెల 3న మార్ఫింగ్ చేసిన ఫొటోలు ఆయన వాట్సాప్‌కు వివిధ ఫోన్ నంబర్ల ద్వారా పంపుతూ భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో భయపడి వారు తెలిపిన యూపీఐడీ నంబర్లకు మొత్తం రూ. 32వేలు పంపించాడు. అంతేకాకుండా ఆయన ఫోన్ ప్రమేయం లేకుండా ఆటోమేటిక్‌గా మెసేజ్‌లు వెళ్లాయి. దీంతో మోసపోయానని గమనించిన శ్యామ్‌కుమార్ మెట్‌పల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

మెట్‌పల్లి రూరల్, మార్చి 5: మండలంలోని కేసీఆర్ తండాకు చెందిన గూగ్లావత్ లక్ష్మి(31) అను వివాహిత గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తుల వేధింపులకు మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై చిరంజీవి మంగళవారం తెలిపారు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన లక్ష్మిని అదే గ్రామానికి చెందిన గూగ్లవత్ భాస్కర్ కొన్ని రోజుల నుంచి వెంటపడి వేధించాడు. దీంతో లక్ష్మి ఇటీవల పోలీసుస్టేషన్‌లో భాస్కర్‌పై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిని మనసులో పెట్టుకున్న భాస్కర్ లక్ష్మిపై కోపం పెంచుకున్నాడు. మంగళవారం ఉదయం లక్ష్మి పొలం పనుల కోసం ఇంటి నుంచి బయలు దేరింది. మార్గ మధ్యలో భాస్కర్, గూగ్లవత్ సురేష్, గూగ్లవత్ వసంత అను ముగ్గురు తిడుతూ ఆమెపై చేయి చేసుకున్నారు. మనస్థాపానికి గురైన లక్ష్మి ఇంటికి చేరుకుని జరిగిన విషయాన్ని ఇంట్లో ఉన్న అత్తమామలకు తెలిపింది. కాసేపటికి ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కొంత సమయం తరువాత కుటుంబ సభ్యులు చూసి భర్తకు సమాచారం అందించగా ఇంటికి వచ్చి చూసేసరికి చనిపోయింది. మృతురాలి భర్త గూగ్లవత్ మహిపాల్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పంచాయతీ కార్యదర్శికి నాలుగేళ్లలో తొమ్మిది ఉద్యోగాలు


శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ

ఇల్లంతకుంట, మార్చి 5: మండలంలోని కిష్టరావుపల్లె గ్రామపంచాయతీ కార్యదర్శి లంబాడి శ్రీనివాస్ ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో గురుకుల పాఠశాల జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యాడు. నాలుగేళ్లలో తొమ్మిది ఉద్యోగాలు సాధించి సత్తా చాటిన సందర్భంగా మంగళవారం శ్రీనివాస్‌ను సన్మానించారు. మెదక్ జిల్లా హవేలిఘన్పూర్ మండలం పరీద్‌పూర్ తండాకు చెందిన శ్రీనివాస్ ఇప్పటి వరకు ఆర్టీసీలో జూనియర్ అసిస్టెంట్, కో ఆపరేటివ్‌లో అసిస్టెంట్ మేనేజర్, పంచాయతీ కార్యదర్శి, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్‌సప్లైలో జూనియర్ అసిస్టెంట్, ఎఫ్‌సీఐలో జూనియర్ అసిస్టెంట్, బీఎస్ఎన్ఎల్‌లో జేఏవో, మున్సిపాలటీలో సీనియర్ అకౌంటెంట్, గురుకుల పాఠశాలలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలు పొందాడు. ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతో ఇంతకాలం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి పంచాయతీ కార్యదర్శిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యాస తిరుపతి, ఎలుక స్వామి, అల్లెపు రజనీకాంత్, మామిడి రాజు, బిగుల్ల విజయ్, న్యాత అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

తాగు, సాగునీటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

●ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ●రాయికల్ మండల సర్వసభ్య సమావేశం

రాయికల్, ఫిబ్రవరి 5: రానున్న ఎండాకాలంలో ప్రజలకు ఇబ్బం దులు కలుగకుండా తాగు, సాగునీటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ లావుడ్య సంధ్యారాణిసురేందర్ నాయక్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలల్లో ఎండలు అధికంగా ఉండే అవకాశం ఉందని, నియోజకవర్గంలో చూస్తే నీటి కొరత వచ్చే ప్రమాదం ఉందన్నారు. గత 100 ఏళ్లలో కురవని వర్షాలు గత జూలైలో కురిశాయని అన్నారు. ఎస్సారెస్పీ జోన్-1లో ఏప్రిల్ 10 వరకు పంటలకు కెనాల్ ద్వారా నీరు ఇవ్వాలని, అన్ని చెరువులు నింపే ప్రయత్నం చేయాలని, చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని తీర్మానించారు. మిషన్ భగీరథ పథకంతో గ్రామాల్లో వేలల్లో నూతన ట్యాంకల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. మిషన్ భగీరథ వాటర్ క్లోరినేషన్‌పై ఇష్టారీతిన మాట్లాడటం ప్రతిపక్షాలకు తగదని అన్నారు. ప్రతి ట్యాంక్‌ను ఎక్కడికక్కడ క్లోరినేషన్ చేసుకోవచ్చునని, ఇది అధికారుల బాధ్యత అని అన్నారు. అనంతరం సభ్యులు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అశ్విని జాదవ్, ఎంపీవో సుష్మా, తహసీల్దార్ ఖయ్యూం, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, పీఏసీఎస్ చైర్మన్‌లు ఏనుగు మల్లారెడ్డి, ముత్యం రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ముఖీద్, ఎంపీటీసీలు దొంతి నాగరాజు, మోర విజయలక్ష్మి వెంకటేష్, మందుల శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

అమలు కానీ హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్

సారంగాపూర్ : అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో నల్ల పోచమ్మ ఆలయం వద్ద రూ. 1.50 లక్షల వ్యయంతో బోర్ మోటారు మంజూరు చేయగా గ్రామస్థులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభయహస్తం మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలన్నారు. ఉచిత బస్సు, గృహ జ్యోతి పథకాలతో పాటు మహిళలకు ప్రతి నెల రూ. 2500 అమలు చేయాలన్నారు. దళిత, గిరిజనులకు అంబేద్కర్ అభయహస్తం ద్వారా రూ. 12 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామంలో అనేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సురేందర్, నాయకులు చిట్ల రమణ, శేఖర్, రాజం, అంబేద్కర్ సంఘం నాయకులు, వెంకటరాజం, రాజయ్య, పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో పూజలు


మెట్‌పల్లి పెద్దమ్మదేవాలయంలోని కుంకుమపూజలో పాల్గొన్న భక్తులు

మెట్‌పల్లి, మార్చి 5 : పట్టణంలోని బంగారు పెద్దమ్మ ఆలయంలోని శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి క్షీరాభిషేకం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలోని బంగారు తల్లి అమ్మవారికి, శ్యామలదేవి, కాత్యాయనీ దేవి, శ్రీవల్లిదేవి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులతో భక్తులు ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసిన అనంతరం కాత్యాయనీ దేవి వ్రతం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఆలయ పురోహితుడు మదన్ శర్మ ప్రత్యేక పూజలు, మంత్రత్సోవాల మధ్య క్షీరాభిషేకం వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులు ఆలయం సమీపంలోని శ్రీ ఐశ్వర్యలక్ష్మి గోశాలను, గోమాలతలకు భక్తులు ప్రత్యేక పూజలు ఆహారం అందజేసి మొక్కులు చెల్లించుకున్నారు. గోశాల తరుపున గాజుల పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకలు విజయవంతం చేయాలి

కోరుట్ల రూరల్, మార్చి 5: మండలంలోని కల్లూరు శివారులోని వెంచర్‌లో నిర్వహించే శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయ ప్రతినిధులు కోరారు. మంగళవారం విశ్వ కల్యాణ భవనంలో భక్తులతో కలిసి సమావేశంలో వారు మాట్లాడారు. విశ్వ కల్యాణ భవనంలో శివ పరమాత్ముడి జెండాను ఎగురవేసి శివపార్వతుల విశిష్టతపై వివరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా డా. అనురాధ ఆరోగ్య పరమైన సందేశాలను అందించారు. విశ్వ కల్యాణ భవన ప్రతినిధి రాజేశ్వరి బెహన్ మాట్లాడారు. రాజేశ్వరస్వామి అవతారంపై భక్తులకు వివరించారు. కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మాదురి, పద్మవతి, మాజీ గ్రామ సర్పంచ్ వనతడుపు అంజయ్యల బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

ముగిసిన మల్లికార్జున స్వామి జాతర

మెట్‌పల్లి రూరల్, మార్చి, 5 : మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయం జాతర ఉత్సవాలు మంగళవారం ముగిసాయి. ఉదయం ఆలయంలో స్వామి వారికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయం ఎదుట అగ్నిగుండం(నాగవెళ్లి) కార్యక్రమాన్ని యాదవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చౌటుపల్లి లావణ్య, చౌటుపల్లి అంజయ్య, షైపాల్, భక్తులు పాల్గొన్నారు.

విస్డమ్ స్కూల్ కరస్పాండెంట్‌కు డాక్టరేట్ ప్రదానం

రాయికల్, ఫిబ్రవరి 5: ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యూమన్ రైట్స్ వారు రాయికల్ పట్టణానికి చెందిన విస్డమ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆర్గనైజేషన్ లీడర్‌షిప్ విభాగంలో 2002 నుంచి ఇప్పటి వరకు ఎంతో మంది అర్హులైన నిరుపేద విద్యార్థులకు విద్యను అందించినందుకుగాను ముత్యంపు రాజురెడ్డి చేసిన సేవలకుగాను ఈ డాక్టరేట్‌ను అందించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

జాబితాపూర్‌వాసికి..

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన కొలగాని నరేష్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ట్రస్ట్ సంస్థ నరేష్‌కు డాక్టరేట్ పట్టాను హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో మంగళవారం అందించింది.

నరేష్ 2019 నుంచి విద్యార్థులకు 200లకు పైగా ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించి, భావిభారత నిర్మాణంలో పౌరులను తీర్చిదిద్దడంలో తన వంతు పాత్ర పోషించినందుకు జీ హెచ్‌ఆర్‌డీ చైర్మన్ రెహమాన్, తెలంగాణ రీజనల్ కో ఆర్డినేటర్ సీమ, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నరేష్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.

నేడు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ సందర్శన

మల్లాపూర్, మర్చి, 5 : మండలంలోని ముత్యంపేట గ్రామ శివారులోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునర్ధురణ సభ సంఘం సభ్యులు నేడు సందర్శించనున్నారు. సభ సంఘం కమిటీ సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొననున్నందున మంగళవారం షుగర్ ఫ్యాక్టరీని ఆర్డీవో శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పరిశీలించారు. షుగర్ ఫ్యాక్టరీ పునర్ధుర కమిటీలోని మంత్రితో పాటు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా ఆర్డీవో, పోలీసులు సందర్శన స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం అభివృద్ధే ప్రధాన లక్ష్యం


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి రూరల్, మార్చి, 5: నియోజక వర్గంలోని గ్రామాల్లో ప్రధానంగా విద్య, వైద్యం అభివృద్ధి పరచడమే ప్రధాన లక్ష్యమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆత్మకూర్, జగ్గసాగర్, మెట్లచిట్టాపూర్, విట్టంపేట, వెల్లుల్ల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజనం, మంచినీరు, బాత్రూమ్, మౌలిక వసతులు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు నేర్పుతున్న విద్య, వసతులు, సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య మెరుగుపడితేనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గంలోని విద్యకు సంబంధించిన సమస్యలను నేరుగా తెలుసుకోని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించ డా నికి పాఠశాలను సందర్శించానన్నారు. పదవ తరగతి విద్యార్థులు ప్రణాళికతో చ దివితే మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు. చదువుల్లో వెనుక బడిన విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. విద్యుర్థులు మంచి జీవితం పొందాలంటే తగినంత శ్రమ విద్య అవసరం దాని కోసం శ్రద్ధగా అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచులు బద్ధం శేఖర్‌రెడ్డి, ఆకుల రాజారెడ్డి, నాయకులు పుల్ల జగన్‌గౌడ్, నర్సింహులు, డాకూరి వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి


మల్యాలలో అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

మల్యాల, మార్చి 5: మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లి లక్ష్యం సాధించుకోవాలని మల్యాల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో నర్సింగరాణి అన్నారు. మల్యాలలోని అంగన్‌వాడీ కేంద్రం-8లో ముందస్తు మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు తమ హక్కులపై అవగాహన కల్పించారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలు, వేధింపులపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ డెస్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పవిత్ర, అంగన్‌వాడీ టీచర్ కళావతి మహిళలు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

కోరుట్ల రూరల్, మార్చి 5 : మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామానికి చెందిన పూదరి సురేందర్‌కు బీమా చెక్కును బ్యాంకు ఉద్యోగులు అందించారు. గ్రామానికి చెందిన సురేందర్ హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపనీలో ఎన్‌ఆర్‌ఐ సంచయ్ ప్లస్ ప్లాన్ లబ్దిదారు కావడంతో అతనికి పాలసీలో రూ. 10,61,000 క్లైం చెక్కును అందించారు. సురేందర్ కొన్ని రోజుల క్రితం అన్యారోగ్యంలో మృతి చెందంగా అతడి భార్య భావనకు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో చెక్కును రామగుండం బ్రాంచ్ మేనేజర్ బోజ్జ నరేందర్, సీనియర్ సెల్స్ మేనేజర్ సోంశేట్టి గోపాల కృష్ణ, ఏజన్సీ మేనేజర్ గడ్డం రమేష్‌లతో పాటు గ్రామస్థులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

రాయికల్, ఫిబ్రవరి 5: ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన రాయికల్ పట్టణానికి చెందిన ఎల్మ గణేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజయ్ తెలిపారు. పట్టణంలోని గాంధీ విగ్రహం నుంచి భరతమాత విగ్రహం వైపు వెళ్తూ ఇతర ప్రయాణీకుల ప్రాణాలకు అపాయం కలిగించేలా ద్విచక్ర వాహనం నడిపాడని తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని జప్తు చేసినట్లు పేర్కొన్నారు.

సింగరావుపేట బీజేపీ అధ్యక్షుడిగా రాజిరెడ్డి

రాయికల్, ఫిబ్రవరి 5: మండలంలోని సింగరావుపేట గ్రామ బీజేపీ అధ్యక్షుడిగా పుప్పాల రాజిరెడ్డిని నియమించినట్లు రాయికల్ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు తెలిపారు. పార్టీ బలోపేతానికి రాజి రెడ్డి చేసిన సేవలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజిరెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు శ్రీరాంగౌడ్, సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి, కార్యదర్శులు గొడ్డండ్ల రాజశేఖర్, ఏనుగు రవీందర్, నాయకులు కంటె భూమేష్, గాజోజి లక్ష్మణ్, కోరెపు రమేష్, మూడపెల్లి వేను, అరిపెల్లి శంకర్ పాల్గొన్నారు.

నీటి సమస్యను తీర్చాలని వినతి

రాయికల్, ఫిబ్రవరి 5: రాయికల్ పట్టణంలోని 8వ వార్డులో నీటి సమస్యను తీర్చాలని కోరుతూ వార్డు కౌన్సిలర్ సునీతతో పాటు వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్‌కు వినతి పత్రం సమర్పించారు. నీటి కొరతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని, సమస్యను పరిష్కరించాలని కోరారు.

నరేంద్రమోదీ పథకాలు పేద ప్రజలకు వరం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి

మెట్‌పల్లి, మార్చి, 5: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరంలాంటిదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. మంగళవారం శక్తి వందన్ అభియాన్ కార్యక్రమాన్ని బీజేపీ పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోని మహిళలు అంతా కమలంతో జోడి కట్టి మరొక్కసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోదీని గెలిపించుకుంటారన్నారు.

నరేంద్రమోదీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఉజ్వల పథకం కింద ప్రతి పేద కుటుంబాలను ఆదుకోవడం, ఇళ్లల్లో మరుగుదొడ్డిల నిర్మాణం, దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్‌యోజన ద్వారా 4 కోట్ల పైన పక్కా ఇళ్లు, ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 5లక్షల బీమా, ఉచిత రేషన్ బియ్యం, సమృద్ధి యోజనలో భాగంగా బాలికలకు జీవన్‌జ్యోతి బీమా రూ. 2లక్షలు, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌తో వివిధ సమస్యాత్మకమైన ఆర్టికల్ 370, త్రిబుల్ తలాక్, రామ మందిరం వంటి అభివృద్ధి పనులు, సంక్షేమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, ధోనికెల నవీన్, చెట్లపల్లి మీనా, కుదుకల రఘు, మద్దెల లావణ్య, బోడ్ల నగేష్, కొయ్యల లక్ష్మణ్, సుకేంటి విజయ్, రమేష్‌యాదవ్, బోడ్ల గౌతం, అరిగెల అజయ్, కలికోట శ్రీకాంత్, భీమ్నాథ్ విజయ్, సుంకే అశోక్, లోలపు అనిల్ పాల్గొన్నారు.

వరిలో అగ్గితెగులు సోకకుండా చర్యలు తీసుకోవాలి

మండల వ్యవసాయ అధికారిణి యోగిత

కథలాపూర్, మార్చి 5: వరిలో అగ్గి తెగులు సోకకుండా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారిణి యోగిత రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని 5వ క్లస్టర్ పరిధిలోని రైతులకు రైతు వేదికలో పంట సాగుపై ఒక్క రోజు శిక్షణను అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి యోగిత రైతులకు పలు సాగు అంశాలపై అవగాహన కల్పించారు. వరి పంటలో అగ్గి తెగులు ఆశించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఒడ్లపై ఉన్న గడ్డిని తొలగించాలని సూచించారు. నత్రజని ఎరువులను అధిక మోతాదులో వాడకూడదని సూచించారు. అగ్గి తెగులుతో పాటు మెడ విరపు తెగులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వీటి నివారణకు తెగులును తట్టుకునే వరి రకాలు సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వినీత, శేఖర్, ఫమీనా, సుష్మశ్రీ, వైష్ణవి రైతులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు

రాయికల్, ఫిబ్రవరి 5: రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుదారులు మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించినవారికి జీరో విద్యుత్ బిల్లు రానట్లయితే ఈ కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తు రశీదు, గ్యాస్ కనెక్షన్ బుక్, మార్చి-2024 కరెంట్ బిల్లు, దరఖాస్తులో నమోదు చేసిన మొబైల్ నెంబర్ తీసుకుని రావాలని అన్నారు.

గొల్లపల్లిలో బీఆర్‌ఎస్ సంబరాలు

గొల్లపల్లి, మార్చి 5 : పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేరు ప్రకటించడాన్ని హర్షిస్తూ గొల్లపల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంబ రాలు జరుపుకున్నారు. పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గోస్కుల జలందర్, ఎంపీపీ నక్క శంకరయ్య, ప్యాక్స్ చైర్మన్ గందె వెంకట మాదవరావు, నాయకులు బోయపోతు గంగాధర్, కాంపెల్లి హన్మాండ్లు పాల్గొన్నారు.

ధర్మపురిలో ముందస్తు మహిళా దినోత్సవం

ధర్మపురి, మార్చి 5: ధర్మపురి పట్టణంలోని న్యూ హరిజనవాడ అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం మందస్తు మహిళా దినోత్సవం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పిల్లల తల్లులను చైర్‌పర్సన్, సూపర్‌వైజర్, అంగన్‌వాడి కార్యకర్తలు సన్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ మాట్లాడుతూ మహిళలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుండాలని పిలుపు నిచ్చారు. అత్యవసర సమయంలో మహిళలు రక్షణ కోసం 100, 1098, 155209, 104, 108 అన్ని రకాల అత్యవసర సేవలకు 112 లకు డయల్ చేసి రక్షణ పొం దవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుసు మ, అంగన్‌వాడి కార్యకర్తలు మాధవిలత, ఆకుల లక్ష్మి పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు

'ఆంధ్రజ్యోతి' వార్తకు స్పందన

కొడిమ్యాల, మార్చి 5: 'మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు లీకేజీ' అనే శీర్షికన ఈ నెల 4న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అయి నీరంతా వృథాగా పోతోంది. అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడంతో అధికారులు మంగళవారం సాయంత్రం మరమ్మతు చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో బస్టాండ్ ప్రాంత వాసులు 'ఆంధ్రజ్యోతి', అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫర్టిలైజర్ షాప్ తనిఖీ

కొడిమ్యాల, మార్చి 5: మండల కేంద్రంలోని చింత శివయ్య ఫర్టిలైజర్ దుకాణాన్ని మంగళవారం ఏవో పి. జ్యోతి తనిఖీ చేశారు. అంతే కాకుండా సింగిల్ విండో కార్యాలయంలోని ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.

11న తైబజార్ వేలం

కోరుట్ల, మార్చి 5 : ఈ నెల 11న తైబజారు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తిరుపతి మంగళవారం తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను తైబజారు వేలం 11వ తేదీన మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాల్గొనే వారు కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా సోమేశ్వరుడి శోభాయాత్ర

మల్లాపూర్, మర్చి 5: మండల కేంద్రంలోని శ్రీ కనక సోమేశ్వరస్వామి శోభయాత్ర ఆలయాభివృద్ధి కమిటీ, భక్తులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని నంది వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి శోభాయాత్ర పుర వీధుల గుండా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ఆలయంలో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కల్వకుంట్ల సుజిత్‌రావును ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి జాతర ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

కుటుంబ వ్యవస్థతోనే భారతదేశానికి గుర్తింపు

సామాజిక సమరసతా వేదిక

రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్

జగిత్యాలరూరల్, మార్చి 5: కుటుంబ వ్యవస్థతోనే భారతదేశానికి గుర్తింపు వస్తుందని సామాజిక సమర సతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని పొరండ్ల భీమన్న ఆలయ ఆవరణలో మంగళవారం సామాజిక సమరసత ఆధ్వర్యం లో కుటుంబ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోని ఏ దేశంలోలేని విధంగా ఉన్న మన కుటుంబ వ్యవస్థనే భారత దేశ గుర్తింపునకు కారణమని, ఆ కుటుంబ వ్యవస్థను విచ్ఛిన్నం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సమరసత జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్, ఉపాధ్యక్షులు సూర్య నారాయణ, కార్యదర్శి సోమిరెడ్డి, భూమరెడ్డి, గీత ఆశ్రమ నిర్వాహకులు రాజిరెడ్డి, అశోక్‌రావు, రాంరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ

రాయికల్, ఫిబ్రవరి 5: మండలంలోని సింగరావుపేట గ్రామంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి బోనాల కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

ఎమ్మెల్సీని కలిసిన ఉపాధ్యాయులు

జగిత్యాల, మార్చి 5, (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మంగళవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి మోడల్ స్కూల్‌లల్లో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని, పదోన్నతులు చేపట్టాలని ఎమ్మెల్సీకి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీఎంఎస్‌టీఏ రాష్ట్రప్రధానకార్యదర్శి కొంతంనగేష్, జిల్లా బాధ్యులు ప్రేమ్‌కుమార్, గంగప్రసాద్, మోహన్, రాజేష్, ప్రవీణ్, రవిచందర్, రాజశేఖర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన ఆలయాలు


రామలింగేశ్వర స్వామి ఆలయానికి రంగులు వేస్తున్న కూలీలు

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో మార్చి 8న శుక్రవారం మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని స్వామి వారలకు అభిషేకం, మహాలింగార్చన, కల్యాణం పూజాది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచనల మేరకు ఉత్సవాల కోసం ఆల యానికి రంగులు వేయించినట్లు ఆయన వివరించారు.

పూజా కార్యక్రమాలు: మహా శివరాత్రి సందర్భంగా ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు భక్తుల అభిషేకాలు, దర్శనం, సాయంత్రం 6 నుంచి రాత్రి 10 వరకు మహా లింగార్చన, రాత్రి 11 నుంచి ఒంటి గంట వరకు లింగోద్భవ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రాత్రి 1 నుంచి 3 వరకు శివకల్యాణం, ప్రాత:కాలం 3 నుంచి 4 వరకు రథోత్సవం జరుగుతుందని ఆయన వివరించారు.

కొడిమ్యాల: మండలంలోని పలు గ్రామాల్లోని శివాలయాలు మహా శివరాత్రి వేడుకలకు ముస్తాబయ్యాయి. ఆలయాల కమిటీ నిర్వహకులు ఆలయాలకు రంగులు వేయించారు. ఈ నెల 6 నుంచి హిమ్మతురావుపేట గ్రామంలో శివరాత్రి ఉత్సవాలను ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ నెల 7న హిమ్మతురావుపేట శివాలయంలో శివకల్యాణం, నాచుపల్లి, నమిళికొండలో 8న శివ కల్యాణం నిర్వహించనున్నట్లు కమిటీ వారు తెలిపారు. 9న అన్నదానం నిర్వహించనున్నట్లు కమిటీ వారు తెలిపారు. ఈ నెల 9న చెప్యాలలో శివ కల్యాణం నిర్వహించ నున్నట్లు చెప్యాల గ్రామస్థులు తెలిపారు.


హిమ్మతురావుపేటలో ముస్తాబైన శివాలయం

కరీంనగర్ కదనభేరిని విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల, మార్చి 5 : ఈ నెల 12న కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించే భారీ బహిరంగ సభను (కదనభేరి) విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కోరారు. మంగళవారం మండలంలోని నాచుపల్లి బృందావనం రిసార్ట్‌లో కొడిమ్యాల, మల్యాల మండలాల స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీ ఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అబద్దపు హామీలను ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మల్యాల జడ్పీటీసీ రాంమొహన్‌రావు, మల్యాల సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు సుదర్శన్, కొడిమ్యాల మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ప్రసాద్, సింగిల్ విండో చైర్మనులు రవీందర్‌రెడ్డి, రాజేందర్, మదుసూధన్‌రావు, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ లింగాగౌడ్, మాజీ సర్పంచు మల్లేశం, కొడిమ్యాల, మల్యాల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్